## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

## రిట్ పిటిషన్ నెంబరు.79/2015

**ఉత్తర్వు:**

ఇరు కక్షిదారుల సమక్షములో, డెప్యూటీ జిల్లా,-ఎన్నికల సంఘం-కం ఆర్.డి.ఓ కదిరి, స్వాధీనంలో,పోలైన ఓట్లను తిరిగి లెక్కించుటకు, అడ్వకేట్ కమిషనరు నియమించిన, కదిలి ఎలెక్షన్ ట్రిబ్యునల్-కం-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, ఇ.ఓ.పి.నెం.4/2013లోని ఐ.ఎ.నెం.24/2014లో తేది.30-12-2014న జారీ చేసిన ఉత్తర్వును ప్రశ్నించుచూ ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది.

2. ఇనగలూరు గ్రామ పంచాయితీ, సర్పంచి ఎన్నికను, పిటిషనరు మరియు ప్రతివాదులు 1 మరియు 2,లు ఎన్నికకు పోటీ పడినారు, మరియు పిటిషనరు సర్పంచి గా ఎన్నికైనారనునది, ప్రస్తుత రిట్ పిటిషన్ పరిష్కారమునకు, క్లుప్తంగా కేసు.ఆ తరువాత, పిటిషనరు ఎన్నికలను రద్దు చేయుటకు మొదటి ప్రతివాది-ఓడిన అభ్యర్థి, ఇ.ఒ.పి.నెం.4/2013 దాఖలు చేసెను. పోలైన ఓట్లను తిరిగి లెక్కించుట కొరకు అడ్వకేట్ – కమిషనరు నియామకమును కోరుతూ ఆమె, ఐ.ఎ.నెం.24/2014ను కూడా దాఖలు చేసెను, మరియు దానిని ట్రిబ్యునల్ అనుమతించెను.దాని వలననే వ్యధ చెంది, ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలైనది.

3. పిటిషనరు యొక్క విద్యావంతులైన న్యాయవాది,చల్లా స్వరూప మరియు డిస్ట్రిక్ట్ కలెక్టర్ (డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆధారిటీ) ఖమ్మం జిల్లా,1 అను **ఈ కోర్టు యొక్క తీర్పును పేర్కొనెను విచారణ మొదలు పెట్టుటకు పూర్వము కూడా1 ఓట్లు** యొక్క తిరిగి లెక్కింపు కొరకు, మధ్యంతర ఉత్తర్వు జారీ చేయుటకు, ఎలక్షన్ ట్రిబ్యునల్ స్వతసిద్ధమైన అధికార పరిధి లేదు, అని తీర్మానము అందు చేయబడినది. ట్రిబ్యునల్ ముందు ఈ చెప్పబడిన తీర్పును ప్రవేశ పెట్టబడినప్పటికీ, అది పరిశీలించబడలేదని మరియు అటువంటి ఉత్తర్వు జారీ చేయుటకు ట్రిబ్యునలు కు అధికారము లేదనియు, ఆయన కొనసాగింపుగా నివేదించెను.

---

1[1] 2014(4) ALT 584

4. వాస్తవములు మరియు పరిస్థితుల దృష్ట్యా ట్రిబ్యునల్ పై పేర్కొన్న ఉత్తర్వును జారీ చేసెనని, వేరొక ప్రక్క , మొదటి ప్రతివాది తరపున హాజరైన విద్యావంతులైన న్యాయవాది సవాలు చేయబడిన ఉత్తర్వును సమర్థించెను.

5. చల్లాస్వరూప (పైన **1వ) తీర్పులో** ఈ కోర్టు క్రింది విధంగా తీర్మానించినది:

"ఎలక్షన్ కమిషన్ ద్వారా, ప్రతి ఎన్నికలు సంబంధించి దర్యాప్తు చేయవల్సియుండు విధానమును నిబంధన చేయునప్పుడు, 1995 నిబంధనలు, రూల్ 7 (1) మరియు (2) ప్రొసీజరు కోడ్, ఆర్డర్ 39 గురించి ప్రస్తావించలేదు.". ఒక ఎలక్షన్ ట్రిబ్యునల్ అనునది , పరిమితి అధికార పరిధి కల్గిన ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన కోర్టు , మరియు ఆ పరిమితులకుమించి ఉత్తర్వు జారీ చేయుటకు అధికారము కలిగి లేదు.అందుకు ప్రతికూలంగా ఎటువంటి నిర్ధిష్ట నిబంధన లేకుండా , సాధారణ సివిల్ కోర్టుకు ఉన్నట్లుగా , ఒక ఎలక్షన్ ట్రిబ్యునల్ కు స్వత సిద్ధ అధికార పరిధిలేదు . ఏ చట్టము అటువంటి అధికార పరిధి ఇవ్వనందు వలన , మధ్యంతర ఉత్తర్వు కొరకు ధరఖాస్తును అనుమతించుటలో ఎలక్షన్ ట్రిబ్యునల్ తన అధికార పరిధిని అధిగమించినట్లుగా తీర్మానించవలసి యుండును . (కుందన్ సింగ్ మరియు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ , ఫస్ట్ క్లాస్ , బర్నాలా[20]; కర్తార్ సింగ్ మరియు సబ్ –డివిజినల్ ఆఫీసర్ , రాంపురా పుల్ [21]; భూపిందర్ సింగ్ మరియు స్టేట్ ఆఫ్ పంజాబ్ [22]; మరియు సుభ్ దేవ్ సింగ్ 18; శ్యామ్ లాల్ 17). **చట్టం క్రింద లేక నిబంధనల ఎటువంటి మధ్యంతర సహాయము** లేక తాత్కాలిక **మధ్యంతర సహాయము గాని , ఇచ్చుటకు ఎటువంటి అధికారం లేదు** . అంతిమ సహాయము **మాత్రమే ఇవ్వవచ్చును.(శ్యామ్ లాల్ 17; మోర్గన్ స్టాన్లీ మ్యూచువల్** ఫండ్ మరియు కార్తీక్ **దాస్ [23]).1995** నిబంధనలు, నిబంధన **12 క్రింద** పేర్కొన్న కేసులకు ట్రిబ్యునల్ సహాయము చేయుటకు పరిమితము చేయబడినప్పుడు, ఇరు పక్షముల ద్వారా సాక్ష్యము ప్రవేశ పెట్టుకు ముందుగా ఐనప్పటికీ ఓట్లు యొక్క తిరిగి లెక్కింపునకు ఎలక్షన్ ఓ .పి.లో మధ్యంతర ఉత్తర్వు జారీ చేయరాదు . అదే రోజున దాఖలైన ఐఏ **నెం.840/2013 లో** వెనువెంటనే **జారీ అయిన సవాలు చేయబడిన ఉత్తర్వు, దానిపై** ఎలక్షన్ ట్రిబ్యునల్ సమక్షములో కక్షిదారుల నుండి సాక్ష్యము ప్రవేశ పెట్టుటకు ముందే , ఎలక్షన్ ఓ .పి.నెం.16/2013 తేదీ.19-08-2013 న సమర్పించబడినది, అది స్వత సిద్ధ అధికార పరిధి లేమి వలన భాధపడవలసినదే. ఇరు పార్టీల మౌఖిక లేక సాక్ష్య పత్రములు ఎలక్షన్ పిటిషనుకు చెందు కక్షిదారులు ప్రవేశపెట్టిన తరువాత, ఓట్ల తిరిగి లెక్కింపు ఆదేశించుట నుండి , ట్రిబ్యునల్ నిరోధించబడునని దీని భావము కాదు . తొలి దశలోనే, ఎలక్షన్ ట్రిబ్యునల్ కు మధ్యంతర ఉత్తర్వు జారీ చేయుటకు స్వతహాగా అధికార పరిధి లేదను

కారణముపై సవాలులో ఉన్న ఉత్తర్వును తప్పక రద్దు చేయవల్సియుండగా , అధికంగా అది ఎలక్షన్ పిటిషన్నే పాక్షికంగా అనుకూల తీర్మానంగా ప్రభావం కల్గియుండగా , ఎలక్షన్ పిటిషన్ను విచారించుటలో ఎటువంటి జాగ్రత్త, ఎన్నికైనట్టి సర్పంచి కార్యాలయాన్ని నిర్వహించడానికి , ఎలక్షన్ పిటిషనరు యొక్క శాసనపరమైన హక్కు కోల్పోవునట్లు చేయుననుటలో, వాస్తవమేనదే.తిరిగి లెక్కింపు అసమానతలు, తిరిగి లెక్కింపులో ప్రతి దశలోను చెల్లని ఓట్ల సంఖ్యలో తేడాలు మరియు రిటర్నింగ్ ఆఫీసరు యొక్క మూడవ సారి తిరిగి లెక్కింపు ఉత్తర్వు ఇచ్చు అధికారములను ,తన, ఎలక్షన్ పిటిషనులోని ఆరవ ప్రతివాది అందులో వాదాంశముగా చేసెను . ఈ విషయంలో రిటర్నింగ్ ఆఫీసరు యొక్క చర్య చట్ట వ్యతిరేకమైనదనియు, తొందరపడి త్రోసి పుచ్చలేమనియు , ఈ విషయములో ఎలక్షన్ ట్రిబ్యునల్ యొక్క విచారణ కొరకే గాని, మరియు భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 226 క్రింద పరీక్ష కొరకు కాదనియు , 6వ ప్రతివాది యొక్క విద్యావంతులైన న్యాయవాది శ్రీ.కె.కె.రతంగపాణి రెడ్డి యొక్క నివేదన .అందువలన, సవాలులో ఉన్న ఉత్తర్వును రద్దు చేయుచూ , అత్యంత శ్రీఘ్రతతో ఎలక్షన్ పిటిషన్ను , మరియు, ఎట్టి పరిస్థితులలోనూ, ఈ ఉత్తర్వు ప్రతి అందిన తేది ఉండి నాలుగు నెలలు దాటకుండా , విచారించుటకు ఆదేశించుట నేను , సముచితమని భావించుచున్నాను .వివాదములోని విశిష్టతలపై ఈ కోర్టు ఎటువంటి అభిప్రాయమును వ్యక్త పర్చలేదని, మరియు, ఈ ఉత్తర్వులో చేయబడిన ఏ పరిశీలన పైనా లేక తన యొక్క ఓ.ఎస్.నెం.16/2013లోని ఐ .ఎ.నెం.840/ 2013లో తేది .25-02-2014 నాటి గతంలోని ఉత్తర్వుపైన ప్రభావితము కాకుండా , ఎలక్షన్ ఓ .పి.ను దాని యొక్క విశిష్టతలపై పరిష్కరించవలెనని , స్పష్టము చేయబడినది."

6. విచారణ మొదలు పెట్టుటకు ముందైనప్పటికీ, ఒక మధ్యంతర ఉత్తర్వు దరఖాస్తును స్వీకరించుటకు మరియు ఓట్ల తిరిగి లెక్కింపుకు ఉత్తర్వు జారీ చేయుటకు ఎలక్షన్ ట్రిబ్యానల్ కు పరిణామ క్రమ అధికారం లేదని ఈ కోర్టుచాలా తీర్పులలో నిశ్చయంగా తీర్మానించినది. పిటిషనరు, పేర్కొన్న తీర్పులను ట్రిబ్యునల్ ముందు ప్రస్తావించినప్పటికీ, ట్రిబ్యునల్ వాటిని ఆలోచనలోనికి తీసుకొనపోవుట, దురదృష్టకరము మరియు కేసులోని వాస్తవములపై ఆలోచన పెట్టలేదు. అందువలన, ఈ కోర్టు యొక్క తీర్పులను పరిగణించక, ఆ తీర్పులకు వ్యతిరేకంగా, సవాలు చేయబడిన ఉత్తర్వును జారీ చేసెను.

7. ఎలక్షన్ ట్రిబ్యానల్-కం-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, కదిరి, యొక్క ఇ.ఓ.పి.నెం.4/2013లోని ఐ.ఏ.నెం.24/2014లో తేది.30-12-2014 ఉత్తర్వును రద్దు చేస్తూ,

ఆప్రకారంగా రిట్ పిటిషన్ అనుకూలంగా పరిష్కరించబడినది.ఈ ఉత్తర్వు ప్రతి అందిన తేది నుండి నాలుగు నెలలలోగా ఇ.ఓ.పి.నెం.4/2013ను పరిష్కరించవలెనని ట్రిబ్యూనల్ కు ఆదేశించబడినది.

పైన పేర్కొన్న ఈ కోర్టు యొక్క తీర్పులను ట్రిబ్యునల్ అధ్యక్షత వహించుచున్న అధికారి అనుసరించనందున, సంబంధింత రిజిస్ట్రారు, పేర్కొన్న అధికారి నుండి సంజాయిషీ కోరుతూ, తగు చర్యలు చేపట్టవలెనని ఆదేశించబడినారు.

ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.ఈ రిట్ పిటిషన్లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి కొట్టివేయబడతాయి.

**న్యాయమూర్తి ఎ.రాజశేఖర్ రెడ్డి**

6 ఫిబ్రవరి ,2015